శీతోష్ణస్థితి

1. భారతదేశంలో _____ రుతుపవనాల వల్ల అత్యధిక వర్షపాతం సంభవిస్తుంది.
2. నైరుతి రుతుపవనాల వల్ల _____ తీరంలో ఎక్కువ వర్షపాతం సంభవిస్తుంది.
3. రుతుపవనారంభం తొలుత _____ లోని తీర ప్రాంతాల్లో మొదలవుతుంది.
4. తీవ్రంగా వరదలు సంభవించే ప్రాంతం _____.
5. నైరుతి రుతుపవనాల కాలంలో వర్షచ్ఛాయా ప్రాంతం గల రాష్ట్రం_____.
6. మాన్‌సూన్ అనే పదం _____ భాషాపదం నుంచి వచ్చింది.
7. అత్యధిక వర్షపాతం నమోదైన మాసిన్‌రామ్ _____ రాష్ట్రంలో ఉంది.
8. రాజస్థాన్‌లోని _____ లో అత్యల్ప వర్షపాతం నమోదవుతుంది.
9. భారత ప్రభుత్వం _____ సంవత్సరంలో జాతీయ వరద నియంత్రణ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది.
10. DPAP అంటే _____.
11. రుతుపవనాలు అంటే _____.
12. రుతుపవనారంభం అంటే _____.
13. కరువు అంటే _____

జవాబులు

1. నైరుతి; 2. పశ్చిమ; 3. కేరళ; 4. బ్రహ్మపుత్రలోయ; 5. తమిళనాడు; 6. అరబిక్; 7. మేఘాలయ; 8. జైసల్మీర్; 9. 1954; 10. కరువుకు గురయ్యే ప్రాంతాల ప్రణాళిక; 11. రుతువులను అనుసరించి పవనాలు వీయటం, వెనుకకు మళ్లటం; 12. అకస్మాత్తు వర్షాగమనం; 13. సామాన్య వర్షపాతంలో 75 శాతం కంటే తక్కువ వర్షపాతం ఉండే స్థితి.

ముఖ్య ప్రశ్నలు

4-మార్కులు

1. థార్న్‌థ్వైట్ భారతదేశ శీతోష్ణస్థితి ప్రాంతాల వర్గీకరణను వివరించండి?
2. భారతదేశంలో రుతుపవనాల విధాన్ని వర్ణించండి?

2-మార్కులు

1. రుతుపవనారంభం అంటే ఏమిటి?
2. భారతదేశంలోని ప్రధాన వర్షపాత సమస్యలను గురించి క్లుప్తంగా రాయండి?

3. భారతదేశంలో ఎన్ని కాలాలున్నాయి? అవి ఏవి?

4. సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి, ఖండాంతర్గత శీతోష్ణస్థితికి మధ్య భేదాన్ని తెలపండి?

1-మార్కు

1. కరువు అంటే ఏమిటి?

2. రుతుపవనం అంటే ఏమిటి?

3. శీతోష్ణస్థితి వర్గీకరణలో అనుసరించే రెండు ముఖ్య పద్ధతులేవి?